క్లుప్తంగా

బాధిత కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే



రుద్రూర్: అనారోగ్యంతో మృతి చెందిన పోతంగల్ విండో మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి భౌతిక కాయానికి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి శుక్రవారం నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం పోతంగల్ మండలం కల్లూర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు నివాళులు అర్పించారు.

గణిత సెమినార్‌కు కోనాపూర్ ఉపాధ్యాయుడు



కమ్మర్‌పల్లి: జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి గణిత సెమినార్‌కు కోనాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాంప్రసాద్ ఎంపికయ్యారు. సెమినార్‌లో ఆయన పాల్గొని గణితంలో డిజిటల్ విధానంలో బోధన, నూతన పోకడలు తదితర అంశాలపై ప్రసంగించారు.

వేడుకలకు ఆలయాలు సిద్ధం

బాల్కొండ: ముప్కాల్, మెండోరా మండలంలోని పలు రామాలయం, వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఆలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి దర్శనం ఉంటుందని అన్నారు. భక్తులు స్వామి వారిని దర్శించుకోవాలని కోరారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి



భీమ్‌గల్: ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని పీడీఎస్‌యు మండల కన్వీనర్ నరసింహ అన్నారు. భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోలేదని, ప్రస్తుతం ప్రభుత్వమైనా విద్యా రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. కార్యక్రమంలో మహేందర్, కృష్ణ, మణికంఠ, కార్తీక్ పాల్గొన్నారు.

రామాలయానికి చేరిన అయోధ్య అక్షింతలు



ఎడపల్లి: మండలంలోని ఏఆర్పీ క్యాంప్‌లో ఉన్న రామాలయానికి అయోధ్య నుంచి రాముల వారి అక్షింతలు, కలశం శుక్రవారం చేరాయి. దీంతో భక్తులు, గ్రామస్తులు అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు.

కోతుల స్వైర విహారం

- వందల సంఖ్యలో సంచరిస్తున్న వైనం
- భయంతో వణికిపోతున్న జనం



ఆస్పత్రి ఎదుట సంచరిస్తున్న కోతులు



పాఠశాల ఆవరణలో కోతులు

బాల్కొండ: మండల కేంద్రంలో కోతుల బెడద ఎక్కువవుతోంది. ప్రభుత్వ ఆస్పత్రిలో వీటి సంఖ్య ఎక్కువగా ఉండడంతో ప్రజలు, సిబ్బంది రావడానికి జంకుతున్నారు. క్లస్టర్ ఆస్పత్రి కావడంతో రోజుకు 150 నుంచి 200 మంది ఓపీ ఉంటుంది. కానీ కోతుల భయం వల్ల సగం మంది ప్రజలు చికిత్స కోసం ఆస్పత్రికి రావడం మానేశారు. ఆస్పత్రి చుట్టూ కోతులు ఉంటుండడంతో ఇటు రావడానికి జంకుతున్నారు. ఆస్పత్రిలోకి ఎవరు వెళ్లినా దాడి చేస్తున్నాయంటు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడద తొలగించేందుకు సిబ్బంది, ప్రజలు ఎన్ని ప్రయత్నాలు చేసినా మళ్లీ వస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల కోసం ఎలాంటి పోషక ఆహారం తీసుకొచ్చిన చేతుల్లో నుంచి కోతులు లాకెళ్లుతున్నాయని రోగుల సహాయకులు పేర్కొంటున్నారు. ఆసుపత్రిలోని బెడ్ల వరకు కోతులు రావడంతో రోగులు జంకుతున్నారు. దీంతో ఆస్పత్రిలో అడ్మిట్ అయిన వారు మూడు రోజుల్లో డిశార్జ్ కావాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.

జంకుతున్న సిబ్బంది..

ఆస్పత్రికి రావడానికి సిబ్బంది సైతం జంకుతున్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో బయోమెట్రిక్ విధానం ఉంది. కానీ కోతులు గేటు వద్దే గుంపుగా ఉండటంతో సిబ్బంది లోపలికి వెళ్లడానికి అంతరాయం ఏర్పడుతోంది. దీంతో బయోమెట్రిక్‌లో ఆలస్యమవుతుందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలో అదే పరిస్థితి..

మండల కేంద్రంలో ఇదే పరిస్థితి. ఇళ్ల మధ్య వరుస కట్టి వానారాలు తీరుగుతుంటే బయటకు వెళ్లేందుకు గ్రామస్తులు జంకుతున్నారు. కూన పెంకుల ఇళ్ల సంగతి చెప్పనక్కర్లేదు. పెంకులను తీసి ఇళ్లు గుల్ల చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మండల కార్యాలయాల వద్ద..

మండల కేంద్రంలోని మండల పరిషత్, తహసీల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ నందు కోతుల బెడద తీవ్రమవుతోంది. మండల కార్యాలయాలకు ద్విచ క్ర వాహనం మీద వచ్చి బయట పార్కు చేసి లోపలికి వెళ్లి వచ్చే సమయానికి బైకుల సీట్లు, కవర్లు చింపి వేస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కోతుల బెడద నుంచి ఉపశమనం కల్పించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

ఊళ్లో తిరగాలంటే భయమేస్తోంది



ప్రస్తుతం గ్రామంలో కోతులు ఎక్కువ అయ్యాయి. దీంతో ఊళ్లో తిరగాలంటే తిప్పలవుతుంది. కోతులు మీదనే పడుతున్నాయి. గ్రామస్తులం ఎన్నిసార్లు తరిమినా మళ్లీ వస్తున్నాయి. అధికారులు స్పందించి కోతుల బెడదను నివారించాలి.

– సింధూల రాజేందర్, బాల్కొండ

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీవో చందర్ నాయక్

రుద్రూర్: రుణాలు సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిచాలని డీఆర్‌డీవో చందర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో శుక్ర వారం నిర్వహించిన మండల మహిళా సమాఖ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎస్ఆర్ఎల్ఎం స్కీం ద్వారా మంజూరైన రూ. 10 లక్షలు నిధులు ఆరు గ్రామ సంఘాలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాల గంగాధర్, ఐకేపీ ఏపీఎం భాస్కర్, ఎంపీవో సాయిలు, మహిళా మండల సమాఖ్య అధ్యక్షురాలు సవిత, ఐకేపీ సీసీలు, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన

రుద్రూర్ మండల కేంద్రంలో హరితహారం నర్సరీని డీఆర్‌డీవో చందర్ నాయక్ శుక్రవారం పరిశీలించారు. ఒకే రకమైన మొక్కలు ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పూలు, పండ్లు మొక్కలు పెంచాలని సూచించారు. సకాలంలో మొక్కలు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో బాల గంగాధర్, ఈజీఎస్ ఏపీవో మనోహర్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, జీపీ కార్యదర్శి గంగాధర్ ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఆర్మూర్‌టౌన్: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని సుశ్రుత ఆస్పత్రి డాక్టర్ గణేశ్ రెడ్డి, డాక్టర్ మౌనిక అన్నారు. పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ మహిళా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తెవాలన్నారు. అనంతరం రాఘవేంద్ర వ్యాయామ విద్య కళాశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ క్రీడాకారులకు క్రీడా దుస్తుల ను పంపిణీ చేశారు. బాల్ బ్యాడ్మింటన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్, హెచ్‌ఎం భువనేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ సుజాత, రాజేశ్, స్వప్న, భాగ్య పాల్గొన్నారు.



వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే..



ఆలయంలో ప్రతిష్ఠించిన ఆంజనేయ స్వామి విగ్రహం

రుద్రూర్: మండలంలోని రాణంపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ దక్షిణ ముఖ సంజీవని ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రూ. 40 లక్షలతో పున:నిర్మించిన ఆలయం వద్ద ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. బాన్సువాడ నియోజక వర్గాన్ని భక్తి వాడగా మార్చడానికి ప్రతి గ్రామంలో ఆలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రోజాలక్ష్మణ్, ఎంపీపీ సుజాతానాగేందర్, సర్పంచులు తిగుళ్ల గంగామణి, కొర్వ భాగ్యభూషణ్, విండో చైర్మన్ సంజీవరెడ్డి, నాయకులు పత్తి లక్ష్మణ్, ఎన్. బాల్‌రాజ్, పత్తి రాము, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పంట భూముల పరిశీలన



నవీపేట: రబీ పంటల సాగులో సాగునీటి ఆవశ్యకతపై రైతులతో నేరుగా చర్చిస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ పేర్కొన్నారు. మండలంలోని అభంగపట్నం శివారులో అలీసాగర్ కాలువ పక్కన గల పంట భూములను గురువారం పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. అలీసాగర్ ఎత్తిపోతల పథకం నీటిని విడుదల చేసే ముందు పంట సాగు వివరాలను తెలుసుకునేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట బోధన్ ఇన్‌చార్జి ఏడీ సంతోష్, ఏఓ సురేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

తాడ్‌బిలోలిలో పంటల పరిశీలన



రెంజల్: తాడ్‌బిలోలి గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయాధికారి వాజిద్‌హుస్సేన్ శుక్రవారం పరిశీలించారు. వ్యవసాయ బోరుబావుల కింద ముందస్తుగా నాట్లు వేయడం వల్ల చలికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అలీసాగర్ ఎత్తిపోతల ద్వారా ఆయకట్టుకు నీటిని శనివారం విడుదల చేస్తారని వివరించారు. ఆయన వెంట బోధన్ ఏడీఏ సంతోష్, మండల వ్యవసాయాధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, ఏఈవో అజయ్, రైతులు ఉన్నారు.

వంద రోజుల్లో హామీలను నెరవేరుస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబాగౌడ్

ఆర్మూర్‌టౌన్: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలను వంద రోజుల్లో అమలు చేస్తుందని పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోల వెంకటేశ్ అన్నారు. పట్టణంలోని మెడికల్ అసోసియేషన్ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ అవిశ్వాసానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని, అది ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మీర్ మజీద్, షేక్ ఆసిఫ్, అబ్దుల్ ఫయాం, కొంతం మురళి, భూపేందర్, ఆసిఫ్, మీసాల రవి, బట్టు శంకర్, బాల కిషన్, దొండి రమణ, విజయ్ అగర్వాల్ పాల్గొన్నారు.

ఆర్డీవోకు రైతుల వినతి



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

రెంజల్: మండలంలోని బోర్గాం, నీలా గ్రామాల రైతులు బోధన్ ఆర్డీవో రాజాగౌడ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. తహసీల్ కార్యాలయానికి వచ్చిన ఆర్డీవోకు రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం అందించాలని కోరారు. నష్టపరిహారం చెల్లించకుండానే పనులు చేపడుతున్నారని రైతులు వాపోయారు. వెంటనే నేషనల్ హైవే అథారిటీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. 27 మంది రైతులకు చెందిన ఎస్ఎస్ఎఫ్ భూముల్లో సాంకేతిక సమస్య ఉన్నట్లు రైతులకు వివరించారు. పలువురు రైతులకు చెందిన టైటిల్ బుక్కుల్లో ఒకే సర్వేనంబరు ఉండటంతో సమస్య ఏర్పడిందన్నారు. సోమ, మంగళవారాల్లో సర్వే చేయించి పరిష్కరిస్తామని, భూములు నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని ఆర్డీవో రైతులకు వివరించారు. ఆయన వెంట తహసీల్దార్ రాంచందర్ ఉన్నారు.

దోమల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి



సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ విద్య

రెంజల్: దోమల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకునాలని బోధన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని తాడ్‌బిలోలి ఆరోగ్య ఉపకేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఆరోగ్య ఉప కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్‌కు సంబంధించిన దస్తావేజులను పరిశీలించారు. ఆరోగ్య విస్తరణకు తీసుకునాల్సిన జాగ్రత్తలు, సూచనలను స్థానిక సిబ్బందికి అందించారు. అనంతరం ప్రతి శుక్రవారం గ్రామంలో నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహణ కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి రవీందర్, సిబ్బంది రవి, నిర్మల, లక్ష్మీనారాయణ, మంజుల, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకంలో మార్పులు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మాక్లూర్: ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంలో మార్పులు చేయాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు సరికెల రమేశ్ ఆధ్వర్యంలో నాయకులు డిప్యూటీ తహసీల్దార్ పద్మకు శుక్రవారం వినతిపత్రం అందించారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలకే ఈ పథకం వర్తింపజేయాలన్నారు. ఆటో కార్మికులకు నెలకు రూ. 3 వేల ఆర్థికసాయం అందించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు గంగాధర్, శ్రీహరి, పెద్దన్న, అరుణ్, భూమేశ్ పాల్గొన్నారు.

ఎరువులను అందుబాటులో ఉంచాలి



డీలర్లకు సూచనలు చేస్తున్న డీసీవో సింహాచలం

పెర్కిట్: రైతులకు సకాలంలో ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా సహకార శాఖ అధికారి సింహాచలం ఎరువుల డీలర్లకు సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం ఆర్మూర్, భీంగల్ డివిజన్ ఎరువుల డీలర్లు, సొసైటీ సీఈవోలకు వ్యవసాయ శాఖ, సహకార శాఖ ఆధ్వర్యంలో ఎరువులపై అవగాహన కల్పించా రు. ఎరువులు కావాల్సిన డీలర్లు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. స్టాక్ రిజిస్టర్‌లో ఎరువుల నిల్వలను సక్రమంగా నిర్వహించాలన్నారు. అలాగే అధిక ధరలకు ఎరువులను విక్రయించ వద్దని సూచించా రు. కార్యక్రమంలో ఏడీఏ విజయలక్ష్మి, ఏవో హరికృష్ణ, సొసైటీ సీఈవోలు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన రఫీక్



పెర్కిట్: ఆర్మూర్ మండలం అంకాపూర్‌కు చెందిన మహ్మద్ రఫీక్ అయ్యప్ప స్వాములకు భిక్ష పెట్టి మత సామరస్యాన్ని చాటాడు. అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన తన చిన్ననాటి స్నేహితులకు శుక్రవారం పలు రకాల వంటకాలతో భిక్షను పెట్టారు. ఈ సందర్భంగా రఫీక్ మాట్లాడుతూ.. ఆదర్శ గ్రామమైన అంకాపూర్‌లో కులమత విభేదాలకు తావు లేదన్నారు. చిన్ననాటి నుంచి అందరం కలిసి ఉంటు మతసామరస్యాన్ని చాటుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో సంకల్ప యాత్ర



రెంజల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అనే విషయాలను పరిశీలించేందుకే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఎంపీడీవో శంకర్ పేర్కొన్నారు. మండలంలోని నీలా, పేపర్‌మిల్ గ్రామాల్లో సర్పంచులు లలితారాఘవేందర్, అలీయాబేగం ఆధ్వర్యంలో గ్రామసభలను శుక్రవారం నిర్వహించారు. పలు ప్రభుత్వ శాఖల అధికారులు తమ పరిధిలోని పథకాల ద్వారా జరుగుతున్న లబ్ధిని వివరించారు. కార్యక్రమాల్లో పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – సలార్ (తెలుగు)- 08.00, 11.35, 3.10, 6.45, 10.20

స్క్రీన్-2 – సలార్ (తెలుగు)- 08.30, 12.05, 3.40, 07.15, 10.50

స్క్రీన్-3 – ఆక్వామెన్ (ఇంగ్లీష్-2డీ)- 10.15, 08.15, హాయ్ నాన్న- 1.00, యానిమల్ (హిందీ) - 4.15, సలార్ (తెలుగు) - 11.00

స్క్రీన్-4 – డుంగీ (హిందీ) - 9.20, 12.40, 4.00, 7.20

ఘనంగా గణిత దినోత్సవం



కమ్మర్‌పల్లి: కృష్ణవేణి పాఠశాలలో..

జాతీయ గణిత దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

– సాక్షి, నెట్‌వర్క్



అమ్రాద్ పాఠశాలలో..



ఎడపల్లిలోని మాధవి పాఠశాలలో..



భీమ్‌గల్ మండలం లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో..



ఆర్మూర్ లోటస్ స్మార్ట్ పాఠశాలలో



హాసాకొత్తూర్‌లో ఉపాధ్యాయులు



ఆర్మూర్ జెంటిల్ కిడ్స్ పాఠశాలలో..



వేల్పూర్ మండలం మోతెలో..

ఎంపీల సస్పెన్షన్ అప్రజాస్వామికం

బోధన్: పార్లమెంట్ నుంచి 141 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పుట్ట వరదయ్య శుక్రవారం పేర్కొన్నారు. ఇటీవల పార్లమెంట్‌లో చోటు చేసుకున్న పొగబాంబు ఘటనపై సమగ్ర చర్చ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రతిపక్షాలు కోరుతుంటే కేంద్ర ప్రభుత్వం వారి గొంతునొక్కే చర్యలు చేపట్టడం సరైంది కాదని అన్నారు.

రేపు అయోధ్య అక్షింతల ఊరేగింపు

భీమ్‌గల్: భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతలను ఆదివారం ఊరేగించనున్నట్లు విశ్వహిందు పరిషత్ భీమ్‌గల్ శాఖ సభ్యులు శుక్రవారం తెలిపారు. కార్యక్రమన్ని భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

బైక్ చోరీకి యత్నం

ఎడపల్లి: మండలంలోని కుర్నాపల్లిలో శుక్రవారం ఉదయం బైక్ దొంగతనానికి యత్నించిన వ్యక్తిని స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.